

# లింగాపూర్‌లో కారు బీభత్సం

**అదుపు తప్పి చెట్టుకు ఢీకొని బోల్తా**

**యువకుడు మృతి, మరొకరికి తీవ్రగాయాలు**

3

## ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్







రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# జెడ్‌పి సీటు 5 కోట్లు!

**మండలానికి రూ.5 నుంచి 10 లక్షల వరకు ఖర్చు**

**20 మండలాల్లో అభ్యర్థుల బాధ్యత మాదే**

**ఛైర్మన్ గిరి కోసం ఆశావహుల లెక్కలు**

**పోటీకి అధికార పార్టీలో పోటాపోటీ**

**నేనే నిలబడతానంటూ ఎవరికి వారు ప్రచారం**

**క్యాండిడేట్ ఎంపికపై మల్లగుల్లాలు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు వెలువడగానే ఆశావహులు చాపకింద నీరులా రంగంలో దిగారు. అధిష్టానం మాట అటుంచితే రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వచ్చినవారు పోటీకి సిద్ధమవుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ స్థానాల్లో అభ్యర్థులు పోటీపడేందుకు తహతహలాడుతున్నారు. జడ్పీ సీటు బీసీ జనరల్‌కు కేటాయించడంతో జిల్లాలో దాదాపు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఛైర్మన్ పీఠం దక్కించుకోవాలని ఆసక్తి చూపెడుతున్నారు. రాజకీయ అనుభవం ఉన్నవారు, డబ్బు బలం ఉన్నవారు, స్థానికేతరులు, ప్యారాచూట్ లీడర్లు, వెటరన్ నేతలు, రియల్టర్లు ఛైర్మన్ పదవిపై కలలుగంటున్నారు. తమ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఇంకా చర్చించకుండానే పలు మండలాల ముఖ్యనేతలతో మంతనాలు జరుపుతున్నారు. ఈసారి తనకు అవకాశం వస్తుందని, అధిష్టానం కూడా తనవైపే మొగ్గు చూపుతుందని చెబుతున్నట్లు రాజకీయవర్గాల సమాచారం. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఛైర్మన్ పదవి ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది. బీఆర్ఎస్‌లో ఒకరిద్దరి పేర్లు నాయకుల నుంచి వినిపిస్తున్నా అభ్యర్థులు మాత్రం పోటీకి విముఖత వ్యక్తం చేస్తున్నారు. జడ్పీటీసీగా పోటీ చేయాలంటే అనధికారికంగా కనీసం అరకోటి పైమాటే అంటున్నారు. ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో కాస్త తక్కువ వ్యయం అవుతుందని చెబుతున్నారు. జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపెట్టడం లేదు. బీసీల్లో తాండూరు నుంచి ముగ్గురు, కొడంగల్, పరిగి, వికారాబాద్ నుంచి ఒకరేసి చొప్పున ఉండగా ఉమ్మడి రంగారెడ్డి పరిషత్ మాజీ ఛైర్మన్ కుటుంబీకులు కూడా పోటీకి ఉత్సుకత చూపుదుతున్నట్లు రాజకీకవర్గాల సమాచారం. అయితే, ఛైర్మన్ అభ్యర్థి గెలుపొందాలంటే అరకోటి నుంచి కోటి రూపాయల వరకు వెచ్చించడమే

మిగతా 2లో



నందిగామ మండలం సిడి తండాలో నాయకుల ఫ్లెక్సీలకు ముసుగు వేసిన దృశ్యం

# కోడ్ కొరడా షురూ..

**అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియామవళి**

**రాజకీయ పార్టీ నేతల ఫెక్సీలు తొలగింపు**

**దివంగత నేతల విగ్రహాలకూ ముసుగులు**

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు బ్రేక్**

**ముమ్మరంగా వాహనాల తనిఖీలు**

**నందిగామ, అక్టోబరు 1, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల షెడ్యూల్ ప్రకటనతో నంది గామ మండలంలో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ సింగ్ నేతృత్వంలో ఎన్నికల ప్రవర్తన నియామవళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ సిబ్బంది చేత తొలగిస్తున్నారు. మహనీయుల విగ్రహాలపై ముసుగులు తొడిగారు. శంకుస్థాపనలకు ప్రారంభోత్సవాలకు ఫుల్ స్టాప్ పడింది. మండలంలో 19 గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీలకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల

మిగతా 2లో





# కొడంగల్‌లో రేవంత్ మార్క్

- పట్టాలకెక్కుతున్న పెండింగ్ ప్రాజెక్టులు
- నియోజకవర్గ అభివృద్ధికి రూ.10వేల కోట్లతో ప్రతిపాదన
- రూ.224 కోట్లతో మెడికల్, నర్సింగ్, వెటర్నరీ కాలేజీలు
- రూ.1003 కోట్లతో గ్రామీణ రోడ్లకు కొత్త రూపు
- తాగునీటికి రూ.690 కోట్లు
- తాజాగా పట్టణంలో మొదైలైన రోడ్డు విస్తరణ పనులు
- పరిష్కారం కానున్న ట్రాఫిక్ సమస్య



పట్టణంలో రోడ్డు విస్తరణకు కొలతలు వేస్తున్న అధికారులు

**కొడంగల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** కొడంగల్ అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్క్ కనిపిస్తోంది. నియోజకవర్గ అభివృద్ధికి గాను

మిగతా 2లో

### దసరాకు సొంటూర్

**నేడు సిఎం కొడంగల్ రాక**

**కొండారెడ్డిపల్లిలో బంధుమిత్రులతో పండుగ వేడుకలు**

**రేపు కొడంగల్‌లో పార్టీ నేతలతో సమావేశం**

**స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం**

**అభివృద్ధి పనులపైనా ఉన్నతాధికారులతో సమీక్ష**



ఒకే సభలో చాలా రోజుల తార్వత కలుసుకున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తీగల కృష్ణారెడ్డి

# తీగల రూటెటు?

**గతంలో బీఆర్ఎస్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర**

**కొంతకాలంగా హస్తం పార్టీకి దూరం**

**టిడిపి గూటికి వెళతారని ప్రచారం**

**చంద్రబాబుతోనూ నేరుగా మంతనాలు**

**రాష్ట్రంలో సైకిల్‌ను హ్యాండిల్ చేయబోతున్నారని తెలుగుదేశంలో చర్చ**

**తాజాగా రేవంత్‌సభలో ప్రత్యక్షం**

**భవిష్యత్ వ్యూహంపై అనుచరుల్లో ఉత్కంఠ**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 1 ప్రభాతవార్త :** చాలా కాలం తర్వాత ఇద్దరు మాజీ శాసనసభ్యులు ఒకే వేదిక మీద కలుసుకోవడంతో మహేశ్వరం నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి జిల్లాలో చర్చనీయంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి చాలాకాలం తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో జరిగిన ఎఫ్‌సిడిఏ ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అంతకుముందు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నాయకుడు మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో కలవడంతోపాటు ఇద్దరు నాయకులు చాలా నెలల తర్వాత బహిరంగంగా పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్యన ఒకరిని ఒకరు చిరునవ్వుతో పలకరించుకోవడం, అలింగనం చేసుకోవడంతో ఒకసారిగా మహేశ్వరం నియోజకవర్గం రాజకీయాల్లో కొంత ఆసక్తికర చర్చకు తెరలేపింది. మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది. కొంతకాలం పాటు కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర కొనసాగిన అనంతరం కొంతకాలం పాటు కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. తీగల కృష్ణారెడ్డి టిడిపిలోకి తన సొంత గూటికి వెళుతున్నారనే ప్రచారం కూడా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో జోరుగా కొనసాగింది. ఒకటి రెండుసార్లు టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూడా స్వయంగా వెళ్లి ఆయనతో తెలంగాణ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పగ్గాలు చేపడతారని ప్రచారం జరిగింది. కానీ తీగల కృష్ణారెడ్డి మాత్రం ఆదివారం జరిగిన ఫ్యూచర్ సిటీ ఎఫ్ సి డిఏ భవన నిర్మాణానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి సభకు హాజరై వేదికలో ఆసీనులయ్యారు. అంతకుముందు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నాయకుడు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డితో కొంతసేపు ముచ్చటించారు. ఇరువురు నవ్వుతూ ఒకరిని ఒకరు పలకరించుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో కొంత ఉత్సాహం కనిపించింది. తీగల కృష్ణారెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్‌తో కలిసి

మిగతా 2లో

◆ చేవెళ్ల చెల్లెమ్మ

# పట్టు కోసం పావులు

**స్థానిక సమరానికి సబితా ఇంద్రారెడ్డి వ్యూహం**

**కాంగ్రెస్‌కు దీటైన అభ్యర్థుల ఎంపికకు కసరత్తు**

**క్షేత్ర స్థాయిలో క్యాడర్‌కు భరోసా**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 1 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో పట్టు సాధించడానికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి వ్యూహ ప్రతి వ్యూహాలు చేపడుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో పలుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా కీలక భూమిక పోషించిన సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరగటం ఇది రెండో సారి. ఈ సారి కూడా తన పట్టు నిలుపుకోవటానిరి ఆమె పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం, రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గం పూర్తి పట్టు సాధించడానికి వ్యూహ రచనలో ఉన్నారు. గత రెండు మూడు మాసాలుగా ఈ మూడు నియోజకవర్గాల్లో తనకు సమయం దొరికినప్పుడల్లా సభలు సమావేశాలతో పాటు శుభకార్యాలలో పాల్గొంటూ బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడానికి చర్యలు చేపడుతున్నారు. ఈ మూడు నియోజకవర్గాల్లో పార్టీని కిందిస్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రథమ శ్రేణి నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులను కూడా ఎప్పటికప్పుడు వారితో మాట్లాడుతూ ముందుకు సాగుతున్నారు. ఇక ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో కూడా కీలక రోల్ పోషిస్తున్నారు. ఇప్పటికే చేవెళ్ల, రాజేంద్రనగర్‌లో పలు సభలు సమావేశాలు నిర్వహించి అక్కడ పార్టీ క్యాడర్‌కు తాను అండగా ఉన్నానని ధైర్యాన్ని అందిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ స్థానాన్ని కైవాసం చేసుకోవాలన్న ప్రణాళికతో ఆమె జిల్లాలోని సీనియర్ నాయకులతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం. ఇక ఇప్పటికే రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి బీఆర్ఎస్‌లో యువ నాయకుడు పి. కార్తీక్ రెడ్డిని అక్కడ నియోజకవర్గ ఇంచార్జీగా నియమించడంతో కార్తీక్ రెడ్డి కూడా రాజన్న నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే కార్తీక్ రెడ్డి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను తిరుగుతూ బీఆర్ఎస్ నిర్వహించే కార్యక్రమాలకు ధర్నాలకు నిరసనలో పాల్గొంటూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. ఈ మూడు నియోజకవర్గాల్లో జరిగే ఎంపీటీసీలు, జడ్పిటిసిలు త్వరలో జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేటర్ స్థానాల్లో బలమైన బిఆర్ అభ్యర్థులను రంగంలోకి దింపి బీఆర్ఎస్ ఎదురులేదని సాంకేతాల్ని అధికార పార్టీతో పాటు రాష్ట్రంలో కెసిఆర్ కేటీఆర్ దగ్గర మరింత ఇమేజి సంపాదించడానికి ముమ్మర ప్రయత్నాలను ప్రారంభించారు. అందులో భాగంగానే ఇప్పటికే ఈ మూడు నియోజకవర్గాల్లోని సామాజిక వర్గాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి, పార్టీలకు చెందిన సీనియర్ నాయకులను ద్వితీయ శ్రేణి నాయకులను తమ వైపు తిప్పుకోవడానికి కార్యచరణ రూపొందించారు. అందులో భాగంగానే రాజేంద్రనగర్ ఇతర ప్రాంతాల్లో ఇప్పటికే బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. మునుముందు ఈ చేరికలు మరింత పెంచాలని పార్టీలోని సీనియర్ నాయకులకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.

# చివరికి దక్కేదెంత?

**వర్షాలతో పైరుపై విజృంభిస్తున్న తెగుళ్లు**

**రైతులపై అదనపు భారం**

**సన్న రకానికి అధికంగా ఎండాకు తెగులు**

**సగం దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని**

**అన్నదాతల ఆందోళన**



ఎండాకు తెగులుతో రంగు మారిన వరి పైరు

(ప్రభాతవార్త – రంగారెడ్డి అర్బన్)

**వ్యవసాయం అంటేనే గాలిలో దీపం వంటి పరిస్థితి. విత్తనం వేసినప్పటి నుంచే రైతులకు ఇబ్బందులు మొదలవుతాయి. ఎందుకంటే వేసిన విత్తనం నాణ్యమైనదేనా.. లేదా? అనేది మొదటి అనుమానం. విత్తనం సరిగా మొలకెత్తుతుందా? లేదా? అనేది మరో అంశం. అన్నీ సక్రమంగా ఉండి మొలకెత్తినా చేను చీడపీడల బారిన పడకుండా ఉంటుందా? అనేది మరో సంశయం. ఇవన్నీ దాటి తీరా పంట చేతికందే దశలోనూ వర్షాలు, వడగళ్లు పడకుండా పంట కోసుకుంటామా? అనే సంకట పరిస్థితి. ఇలా పంట చేతికందేదాకా ప్రతీ దశలోనూ రైతులకు ఇబ్బందులు తప్పవు. కొన్ని సార్లు పెట్టుబడి కూడా రాక నష్టాలపాలవుతారు.**

తాజాగా రంగారెడ్డి జిల్లాలో వరి రైతులను ఎండాకు తెగులు దిగులు పట్టుకుంది. జిల్లా వ్యాప్తంగా వరి, మక్కా, పసుపు, సోయా, పత్తి, పెసర్లు కందులు పైర్లను రైతులు సాగు చేస్తున్నారు. అత్యధికంగా వరి నాలుగు లక్షల 37వేల ఎకరాల్లో సాగవుతోంది.

**ఎన్నడూ లేనివిధంగా తెగుళ్ల బెడద**

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా సన్నరకం వరి పైరుకు ఎండాకు తెగులు సోకింది.

ప్రస్తుతం ప్రస్తుతం పైరు పొట్ట దశలో ఉంది. ఈ తెగులు సోకిన పంటను ఉదయం వేళ పరిశీలిస్తే ఆకుల నుంచి పచ్చని జిగురు పదార్థం పైకి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ పదార్థం సూర్యరశ్మికి గట్టిబడి చిన్న చిన్న ఉండలుగా మారి, గాలి వీచినప్పుడు ఆకు నుంచి నీటిలోకి, ఇతర మొక్కలకు, ప్రధాన పొలానికి వ్యాప్తిస్తుందని పేర్కొంటున్నారు. వరిపైరు కంకి పాలుపోసు కొనే దశలో తెగులు ఆశించటంతో ఆకుల్లో హరిత పదార్థం తగ్గడం ద్వారా వెన్నులు పాక్షి కంగా మాత్రమే బయటికి వస్తాయని, అంతేకాకుండా గెలలు పాలుపోసుకోక తాలు గింజలుగా మారిపోతాయని వివరించారు. ఎండాకు తెగులు ప్రభావంతో మొక్క ఆకుపచ్చగా ప్రారంభమై, క్రమంగా పసుపు చారలుగా మారి, తర్వాత గోధుమ రంగులోకి మారి, ఎండిపోతుందని రైతులు తెలిపారు. ఈ తెగులు నివారణకు ఎన్నిరకాల మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాలేదని అన్నదాతలు వాపోతున్నారు.

**వరిని ఆశించడానికి కారణాలు..**

గాలిలో తేమ అధిక శాతం ఉండడం, ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం, అధిక వేగంతో గాలులు వీచే సమయంలో సగటు ఉష్ణోగ్రత 22 నుంచి 26 సెంటిగ్రేడ్ మధ్య ఉండడం ద్వారా ఈ తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం రైతులు సాగుచేస్తున్న దీర్ఘకాలిక,



**వికారాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మందు బాబులకు ఈ దసరా పండుగా నిరాశను కనబర్చనుంది. దసరా పండుగ రోజునే గాంధీ జయంతి రావడంతో మద్యం ప్రియులకు మందు దొరికే పరిస్థితి కనిపించడం లేదు. కొంతమంది మద్యం ప్రియులు ముందస్తుగా రెండు రోజుల ముందు నుంచి వైన్స్ దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి నిల్వ ఉంచుకుంటున్నారు. మరి కొంతమంది బెల్ట్ షాపుల్లో మద్యం విరివిగా లభిస్తుందని భావించి తాపీగా ఉన్నారు. గురువారం గాంధీ జయంతి, దసరా పండుగ రావడంతో మద్యం, మాంసం దుకాణాలు మూసివేస్తారని భావించి ఇప్పటి నుంచే షాపుల ముందు ప్రజలు బారులు తీరారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కానుండటంతో.. జిల్లాలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. పట్టణ, మండల కేంద్రాల్లోని మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసిపోయాయి. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 59 మద్యం షాపులు ఉన్నాయి. ఈ మద్యం షాపుల్లో ప్రతి నెల సరాసరి రూ.60 కోట్లు మద్యం అమ్మకాలు జరుగుతాయి. ప్రతి నిత్యం రూ.2 కోట్లు మద్యం అమ్మకాలు జరుగుతాయి. ఈ దసరా పండుగకు మరో 50 లక్షల నుంచి రూ.కోటి వరకు అమ్మకాలు ఎక్కువగా అవుతాయని ఎక్సైజ్ అధికారులు అంచనా వేశారు. తీరా గాంధీ జయంతి రావడంతో ఎక్సైజ్ శాఖ ఆశలు అడియాశలు అయ్యాయని సంబంధిత శాఖ అధికారులు పెదవి విరుస్తున్నారు. కనీసం బెల్ట్ షాపుల్లో అయినా అనధికారికంగా మద్యం విక్రయాలు జరుపుదామంటే..పోలీస్ శాఖ వారు గత రెండు రోజుల నుంచి వాహనాల తనిఖీలు చేపట్టి మద్య ప్రియుల నోట్లల్లో పైపులు పెట్టేస్తున్నారు.

# దసరా రోజు.. నిరాశ!

**గాంధీ జయంతి వేళ.. వైన్ షాపుల బంద్‌కు ప్రభుత్వం ఉత్తర్వులు**

**ఉసూరు మంటున్న మద్యం ప్రియులు**

**ముందస్తు స్టాకు కోసం షాపులకు క్యూ**

**నిత్యం జిల్లా వ్యాప్తంగా రూ. 2కోట్ల అమ్మకాలు**

**పండుగ జోష్‌తో మరో కోటి పెరుగుతుందని ఎక్సైజ్ శాఖ అంచనా**

**కలక్షన్ల కిక్కుపై చేజారిన ఆశలు**

దీంతో మద్యం జోలికి వెళ్ళాలంటేనే జంకే పరిస్థితి మద్యం ప్రియుల్లో నెలకొంది. పోలీస్ అధికారికి మద్యం తాగి పట్టుబడితే..గాంధీ జయంతి రోజున మద్యం ఎలా లభించిందని, ఆరా తీసి బెల్ట్ షాపుల యజమానులపై కొరడా ఝులిపించేందుకు సంబంధిత పోలీసు శాఖ అధికారులు సంసిద్ధులై ఉన్నారు. దీంతో ఎక్సైజ్ శాఖ లక్ష్యాన్ని చేరుకోవడం కష్టతరంగా మారింది. ఏదైఏమైన మద్యం బాటిళ్ళ కోసం మంగళ, బుధవారాలు మద్యం ప్రియులు క్యూ లైన్లో వేచి ఉండి మద్యం బాటిళ్ళను ముందస్తుగా కొనుగోలు చేశారు. గాంధీ జయంతి రోజున మద్యం లక్ష్యాన్ని చేరుకుని ఎక్సైజ్ శాఖ పై చేయిగా నిలుస్తుందా..మద్యం అమ్మకాలను అరికట్టి పోలీస్ శాఖ పై చేయిగా నిలుస్తుందా వేచి చూడాల్సిందే.

**చిల్కూర్‌లో రియల్ దందా**

**అనుమతి పొందిన లే అవుట్‌కు భిన్నంగా నిర్మాణాలు**

**చోద్యం చూస్తున్న అధికారులు**

3

# విజయానికి ప్రతీక విజయదశమి

### ..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

### ..దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** విజయానికి ప్రతీక విజయదశమి అని, దసరా అనేది చెడును జయించి మంచిన సాధించటం జ్ఞానంతో విజయాన్ని చాటి చెప్పటం సంస్కృతికి నాంది అని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొంటూ మహిషాసురునిపై దుర్గామాత సాధించిన విజయానికి గుర్తుగా అమ్మవారిని కొలుస్తూ తలుస్తూ దేవీ శరన్నవరాత్రులను వివిధ అలంకరణలతో అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు. జిల్లా ప్రజలందరికి అమ్మవారి కరుణ కటాక్షలు కలగాలని అమ్మవారి చల్లని చూపులు మన అందరిపై ఉండాలని, జిల్లా ప్రజలందరికి అన్నింటా విజయం సిద్ధించాలని కోరుకుంటున్నట్లు, ఈ దసరా పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ మనుచౌదరి ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### -జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్

**వికారాబాద్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి)ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీలవారికీ కలెక్టర్ వివరించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ డి ఇ ఓ, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి అధికారుల ం నియమించడం జరిగిందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్‌టి, వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారుల ం నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సందర్భంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 08416-235291 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సుధీర్, లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,డిపిఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్

# చిల్కూర్‌లో 'రియల్' దందా

### అనుమతి పొందిన లే అవుట్‌కు భిన్నంగా నిర్మాణాలు
### ఓ వెంచర్‌లో ప్రజావసరాలకు వదలాల్సిన పది వేల గజాలు మాయం
### కోట్లాది రూపాయలకు ప్లాట్లు విక్రయిస్తూ అక్రమార్జన
### అధికారుల పర్యవేక్షణ లేదని స్థానికుల మండిపాటు



చిల్కూర్ వెస్ట్‌సైడ్ వెంచర్ యొక్క మ్యాప్

**మొయినాబాద్, అక్టోబరు 1 (ప్రభాతవార్త) :** నివాస గృహ సముదాయాల నిర్మాణంలో ప్రభుత్వం విధించిన ప్రత్యేక నిబంధనలకు నీళ్లొదొలుతూ లాభార్జనే ధ్యేయంగా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. ఎక్కడ వెంచర్ వేసినా చట్ట ప్రకారం ఉన్న షరతులన్నీ పాటిస్తున్నామని అధికారులకు దరఖాస్తు చేసుకుని.. అనుమతులు తీసుకోవటం, ఆ తర్వాత ఇష్టారాజ్యంగా వ్యవహరించటం పరిపాటిగా మారుతోంది. ఈ విషయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమార్కులకు ఆడిందే ఆటగా ఉంది. తాజాగా మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని చిల్కూర్‌లో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన ఓ వెంచర్ లే అవుట్ వ్యవహారం తెరపైకి వచ్చింది. రెవెన్యూ సర్వే నెం. 696లో నిర్మాణమైన భవన సముదాయాలకు చూపించిన స్థలంలో ప్రభుత్వానికి చూపించిన పబ్లిక్ పార్కులు, క్రీడా ప్రదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి. వాటి కోసం వినియోగించాల్సిన మూడు వేల గజాల్లో భవన నిర్మాణాలు చేపట్టారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ వెంచర్ యాజమాన్యం చిల్కూర్‌లో 2006లో 94 ఎకరాలలో సామూహిక భవనాలు నిర్మిస్తామని ప్రభుత్వానికి నివేదించిందని తెలిపారు. అందులో 17 ఎకరాల 4 గుంటల భూమిని ప్రజల ఇళ్ల ప్లాట్ల కోసం, క్రీడా, పార్కు, శ్మశాన వాటిక, రోడ్ల కోసం, విద్యుత్ సంబంధిత అవసరాల కోసం మూడు వేల గజాల స్థలాన్ని కేటాయిస్తున్నట్టు చూపించారని పేర్కొన్నారు. నిర్మాణాలపై మున్సిపాలిటి అధికారుల తనిఖీలు లేకపోవడంతో ప్రజావసరాల కోసం కేటాయించిన వదిలిన కోట్ల రూపాయల విలువ చేసే భూములను సైతం ప్లాట్‌లుగా అమ్మేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై మున్సిపాలిటి అధికారులకు, సబ్‌రిజిస్ట్రార్‌కి, తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించలేదని నిరసన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా చిల్కూర్‌లో సాగుతున్న అక్రమ నిర్మాణాల అడ్డుకట్ట వేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.



పార్కు స్థలాలను కబ్జాచేసి 3వేల ఎకరాల్లో అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమనిర్మాణాలు

# కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొని బోల్తా

### ..ఒక యువకుడు మృతి, మరో యువకునికి తీవ్రగాయాలు

### ..లింగాపూర్ తండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం

**శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త ;** లింగాపూర్‌తండ సమీపంలో కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొని బోల్తా పడటంతో ఓ యువకుడు మృతిచెందగ, మరో యువకునికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్ తండ సమీపంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన దొండ రాజు కుమారుడు దొండ తనుష్ (19) విద్యార్థి, అదే గ్రామానికి చెందిన అతని స్నేహితుడు బి.సాయిదీపక్(16) ఇద్దరు కలిసి బుధవారం ఉదయం డీజిల్ కోసం సాయిదీపక్‌కు చెందిన ఎపి29ఎవి2291నెంబరు గల కారులో మూడుచింతలపల్లికి వెళ్లి డిజిల్ కారులో నింపుకుని తిరిగి అద్రాస్‌పల్లి గ్రామానికి కారులో బయలు దేరగా లింగాపూర్‌తండ గ్రామ సమీపంలోకి చేరగానే ఆ కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడినట్లు తెలిపారు. దీంతో కారు డ్రైవర్ అయిన తనుష్ తల,కాళ్లు, శరీరభాగంలోని ఇతర బాగాలై గాయాలు అయి తీవ్ర రక్తస్రావం కావటం కాగ, తోటి స్నేహితుడు సాయిదీపక్‌కు భుజం, ముఖం, ఇతరు భాగాలపై గాయాలు అయి రక్తస్రావం అయినట్లు తెలిపారు. వారిని వెంటనే కీసరలోని లైఫ్‌లైన్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించగ దొండ తనుష్ మృతిచెందినట్లు తెలిపారని వారు ప్రకటించినట్లు పోలీసులు తెలిపారు. ఇక గాయపడిన సాయిదీపక్‌ను చికిత్స కోసం అల్వాల్‌లోని ఓజోన్ ఆసుపత్రికి తరలించినట్లు చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో కారు బొల్తా పడి దెబ్బతిన్న దృశ్యం

# అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి..

### దసరా పండుగ అందరి కుటుంబాలలో సంతోషాన్ని నింపాలి



పూజలు చేస్తున్న టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



శివాలయంలో హోమం చేస్తున్న భక్తులు



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో భక్తులు

### ఆమనగల్లులో...

**ఆమనగల్లు, అక్టోబరు 1 ప్రభాతవార్త:** అమనగల్లు పట్టణంలో జరుగుతున్న దేవిశరన్నవ రాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 22న ప్రారంభమైన వేడుకలు బుధవారం నాటికి తొమ్మిదిరోజులకు చేరుకున్నాయి. పట్టణంలోని 15వార్డు శివాలయంనగర్ కాలనీలోని పురాతన శివాలయం జరుగుతున్న ఉత్స వాలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆలయ పూజారులు చెరుకు శివకుమార్, చెరుకు అక్షయ్‌కుమార్‌లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలి కారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం ఆవరణలో ఉత్స వ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో సుంకిరెడ్డి వెంట ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, శివ, చంద్రశేఖర్, మల్లేశ్, ఆచారి వెంట కండె హరిప్రసాద్, గుర్రం కేశవులు, అప్పం శ్రీను, భీమనపల్లి దుర్గయ్య, శ్రీకాంత్‌సింగ్, ఎర్రవోలు మహేశ్, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో....

ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దసర పండుగ పురష్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బుధవారం అమ్మవారు మహిషాసురవర్ధిని అవ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకపూజలు, హోమాలతో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయం విరజిల్లింది. కార్యక్రమంలో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో ఆలయఅభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మా, ప్రతినిధులు బికుమాండ్ల డాక్టర్ శ్రీనివాస్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, నటరాజ్‌యాదయ్యగుప్త, ఆనంద్, కండె లింగయ్య, మేడిశెట్టి శ్రీధర్, కండె సుమన్ తదితరులు ఉన్నారు.

### అపరాజిత దేవిగా ..

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 1, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో శరన్నరాత్రోత్స ల్లో భాగంగా భక్తులకు అమ్మవారు బుధవారం పదవ రోజున అపరాజిత దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలయ ట్రస్టు సభ్యుడు బి. కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బి. సత్తిరెడ్డి, బి. జగన్‌మోహన్‌రెడ్డి, అబ్బవతి నర్సింహ, బి. రాజేశ్వర్‌రెడ్డి, జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, ఆలయ ట్రస్టు సభ్యులు సిద్ధి రాములు గుప్తా, వెంకటరావు, మోహన్‌రావు, పి. నర్సింహారావు, గాలి బిక్షపతి, వేణుగోపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### మాడ్గుల మండలంలో...

**మాడ్గుల, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆర్కపల్లి గ్రామ పంచాయితీలో ప్రతిష్టించిన అమ్మవారు బుధవారం మహిషాసురమర్ధినిగా దర్శనమిచారు. ఈ సందర్భంగా అమ్మవారికి దండు శ్రీనివాస్‌గౌడ్ దంపతులు పూజనిర్వ హించారు. ఈ పూజ కార్యక్రమంలో దీక్ష భక్తులతో పాటు నాయకులు జమలాపురం రామకృష్ణ, పిప్ప ల యాదయ్య, జగన్మోహన్‌గుప్త, వై శంకర్, ఏ శివ, అంతిరెడ్డి, శ్రీనివాస చారి పాల్గొన్నారు.

### తలకొండపల్లిలో..

**తలకొండపల్లి, అక్టోబర్ 1, ప్రభాత వార్త :** తలకొండపల్లి గ్రామ సమీపంలో వెలిసిన కాళికామాత అమ్మ వారిని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బుధవారం దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పద్మ నరసింహ. గోపాల్ నాయక్. లలిత జోగయ్య ఆలయ పూజారి శ్రీకాంత్, బారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దండు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు

### కొత్తూరులో..

**కొత్తూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** బతుకమ్మతో తెలంగాణ సాంస్కృతిక వైభవం దసరా పర్వదినం అందరికి ఆనందం నింపాలని మాజీ అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో జై భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత మండపం వద్ద బుధవారం మాజీ



ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, స్థా నిక సీనియర్ నాయకులు కడెంపల్లి




శ్రీనివాస్ గౌడ్ దేవేందర్ యాదవ్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అందరం కొత్తూరు మున్సిపాలిటీ తో పాటు మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అమ్మ వారి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న దాన కార్యక్రమానికి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ, శరన్నవరాత్రి



ఉత్స వాల సందర్భంగా అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం సంతోషకరమని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు బతుకమ్మ ఆడి తెలంగాణ సంస్క ృతిని ప్రపంచానికి చాటు తున్నారని అన్నారు. ఈ దసరా పండుగ అందరి కుటుంబాలలో సంతోషాన్ని నింపాలని, ప్రతి ఒక్కరి కుటుంబసభ్యులు సంతోషంగా పర్వదినాన్ని జరుప ుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కౌన్సి లర్ మాదారం నరసింహా గౌడ్, బ్యాగరీ యాదయ్య, టి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి చారి, బండి కృష్ణ, శివ చారి, తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో...

**ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామ కళ్యాణ కామేశ్వరీ దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్స వాలో భాగంగా 8వ రోజు బుధవారం కామేశ్వరీదేవి శ్రీమహిషాసురమర్దినిదేవి రూపంలో భక్తులకు



శ్రీమహిషాసురమర్దినిదేవి రూపంలో



ఛండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

దర్శనమిచ్చారు. గురువారం విజయదశమి సందర్భంగా మహాపూర్ణాహుతి, శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం శమీపూజ నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రి ఉత్స వాలలో భాగంగా ఆలయంలో అర్చకులు శివకుమార్ ఆధ్వర్యంలో ప్రతిరోజు కళ్యాణకామేశ్వరీ దేవికి అభిషేకం, అర్చన మూలమంత్రహోమాలు, సాయంత్రం లలిత సహస్రనామాలతో కుంకు మార్చన నిర్వహిస్తున్నారు. దేవాల య ఆవరణలో ఛండీహోమం నిర్వ హించగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి దంపతులు పాలొ ్గన్నారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, మాదా రం, అంకుశాపూర్, అవుషాపూర్, మర్రిపల్లిగూడ తదితర చోట్ల ఏర్పాటు చేసిన దుర్గామత మండపాల్లో అమ్మవారిని శ్రీమహిషాసురమర్ధిని దేవి రూపంలో అలంకరించగా భక్తులు దర్శనం చేసుకున్నారు. ఎన్ఎఫ్‌సీనగర్ విశ్వేశ్వరగిరి క్షేత్రంలో అమ్మవారు మహంకాళీ రూపంలో దర్శనమిచ్చారు. దసరా సందర్భంగా గురువారం శ్రీసద్గురు సాయినాధుని మహసమాధి ప్రత్యేక



అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో అపరాజిత దేవిగా అమ్మవారు అలంకరణ

అర్చన, అభిషేకం, సాయంత్రం శమీపూజ జరుగుతుందని నిర్వహకులు శివకుమార్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో మహర్నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఘట్టుమైసమ్మగుట్ట దేవస్థానం, శివారెడ్డిగూడ, మర్రిపల్లిగూడ తదితర చోట్ల అమ్మవారి దేవాలయ ఆవరణలో పెద్ద సంఖ్యలో వాహనాలకు పూజలు చేశారు. దుకాణాలు, కంపెనీల్లో ఆయుధపూజలు ఘనంగా చేశారు. దసరా సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో వస్త్ర దుకాణాలు, చెప్పులు, కిరాణ, పూజాసామాగ్రీ, పూల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. గురువారం విజయదశమి కాగా గాంధీ జయంతి రావడంతో మద్యం, బార్లు, మాంసాహారం హోటళ్లు, మాంసం, చికెన్ దుకాణాలు మూసి వేయాలని అధి ్కారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం అర్థరాత్రి వరకు మద్యం దుకాణాలు, మాంసం దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

### శామీర్‌పేటలో...



శామీర్‌పేటలో శ్రీదుర్గామాత విగ్రహం వద్ద భక్తులు

**శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగ శామీర్‌పేటలో శ్రీదుర్గామాత విగ్రహం వద్ద పూజలు ఘనంగా జరిగాయి. బుధవారం శామీర్‌పేటలోని శ్రీదూర్గమాత విగ్రహం వద్ద నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా పూజలు ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శ్రీదుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. గత వారం రోజుల నుంచి నిత్య పూజలు రోజు వారిగ శ్రీ దురా ్గమాత అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. శామీర్‌పేటలోని నాయ కులు, యువకులు, మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## కొడంగల్ తహశీల్దార్‌గా రాంబాబు



తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాంబాబు

**కొడంగల్,అక్టోబర్ 1ప్రభాతవార్త** కొడంగల్ తహశీల్దార్‌గా రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం స్దానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంతకు ముందు రాష్ట్ర సచివాలయంలో పనిచేసినట్లు చెప్పారు. అక్కడి నుంచి కొడంగల్‌కు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఇదివరకు ఇక్కడ తహశీల్దార్‌గా నెలరోజుల పాటు కొనసాగిన దీపక్ శ్యాంసన్ జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్ళారు.



ఇందూరులో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ విజయోత్సవాలు

## వ్యక్తిత్వ నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

..ముఖ్య వక్త ముత్యంరెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని వికారాబాద్ ముఖ్య వక్త ముత్యంరెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ళ స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ ఇందూరు శాఖ అధ్వర్యంలో స్థానిక మైసమ్మ దేవాలయం వద్ద విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య వక్త ముత్యంరెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృతశాఖలలో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని అన్నారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగారాబోయే రోజులలో ఇంటింటి జన జాగారణ చేపట్టబోతోందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుర్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

**కొడంగల్,అక్టోబర్ 1ప్రభాతవార్త:** భార్య అక్రమ సంభంధం పెట్టుకున్నదే అనుమానంతో భర్త హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..దుద్యాల మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన మౌనిక(27)ను 9 సంవత్సరాల క్రితం కొడంగల్ మండలంలోని చిన్ననందిగామకు చెందిన అంజనేయులుతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడ, ఒకమగ పిల్లలు ఉన్నారు. గతకొంతకాలంగా భార్య ఇతరులతో అక్రమ సంభం ధం పెట్టుకొందని గ్రామ కులపెద్దలకు భర్త ఫిర్యాదు చేశారు. గ్రామస్థులు, కుల పెద్దలు పలుమార్లు భార్యభర్తకు నచ్చజెప్పినా అమెలో మార్పు రాలేదు. బుధవారం ఉదయం ఈ విషయంలో గొడవ జరిగి భార్య గొంతు నులిమి హత్య చేశారు. సంఘటనపై మృతురాలి తండ్రి కిష్టప్ప ఫిర్యాదు మేరకు అంజనేయులుతో పాటు వారి తల్లిదండ్రులు వెంటమ్మ, కనకయ్యలపై కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## ఎండి కరుణాకర్ అవకతవకలకు పాల్పడ్డారు

**సొసైటీ గత ఎండీ కరుణాకర్‌పై యూబిఐ డిజిఎంకు రైతుల ఫిర్యాదు**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో మాజీ ఎండి కరుణాకర్ అవకతవకలకు పాల్పడ్డారని, చైర్మన్ నిర్లక్ష్యంతోనే ఋణమాఫీ ప్రక్రియలో జాప్యం జరిగిందని ఆయన పై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు హైదరాబాద్‌లోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. సొసైటీ గత మేనేజింగ్ డైరక్టర్ కరుణాకర్ అవినీతి, అక్రమాల కారణంగా రైతులకు ఋణమాఫీ కాలేదని ఆయన ఆరోపించారు. సొసైటీలో 1,189 మంది రైతులకు ఋణమాఫీ అమలు కాకపోవడానికి ఆయన వ్యహరించిన తీరే కారణమని పేర్కొన్నారు. గత ఎండీ కరుణాకర్ అర్హులైన రైతుల ఋణమాఫీ జాబితాను ఆలస్యంగా పంపించారని, రైతుల పేర్లు, తీసుకున్న ఋణాల మొత్తంలో కూడా ఎక్కువ, తక్కువగా చూపారని ఆరోపించారు. సొసైటీలో ఋణమాఫీ జాబితాలో అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణ అయ్యిందని అంతర్గత ఆడిట్ చేసి సహకార, వ్యవసాయ అధికారులకు 43 మంది ఋణమాఫీ అర్హులు కారని గుర్తించి జాబితాను నుంచి తొలగించి మరోసారి పంపాలని వ్యవసాయ అధికారులు సూచించారని తెలిపారు. ఎండి చేసిన నిర్వాకం వల్ల ప్రభుత్వానికి జాబితా సకాలంలో పంపకుండా జాప్యం చేయడంతోనే ఋణమాఫీ కాలేదని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన గత ఎండి కరుణాకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఋణమాఫీ బాధిత రైతులను ఆదుకోవాలని ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విజిలెన్స్ విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు చింతల గోపాల్‌రెడ్డి, హరినాద్‌రెడ్డి, రమేశ్, మల్లేశ్, రవీందర్‌రెడ్డి తదితరులు డిజిఎంకు ఫిర్యాదు చేసి వచ్చారు.

# కాస్త సమయం ఇవ్వండి



మేధా కంపెనీ ప్రతినిధులు ఇరిగేషన్ ఏఈకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

### మేమే నాలాపై ఆక్రమణల తొలగించుకుంటాం

### హైడ్రాకు మేధా కంపెనీ యాజమాన్యం వినతి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 1, ప్రభాత వార్త:** నాలా అక్రమణను తామే తొలగించుకుంటామని తమకు కొంత సమయం కావాలని జోడిమెట్లలోని మేధా కంపెనీ యాజమాన్యం హైడ్రా అధికారులకు లిఖిత పూర్వక వినతి పత్రం అందజేశారు. పోచారం మున్సిపల్ జోడిమెట్లలోని మేధా కంపెనీ వారు నాలాను అక్రమించి నిర్మాణాలు చేపట్టగా ఇటీవల కురిసిన వర్షాలకు వర్షం నీరు రోడ్డుపై చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడటంతో స్థానికులు మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డితో కలిసి హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా అధికారులు, ఇరిగేషన్ శాఖ ఏఈతో కలిసి మేధా కంపెనీ నాలాపై నిర్మించిన కట్టడాలు తొలగించడానికి అన్ని హంగులతో రాగా కంపెనీ యాజమాన్యం తమకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులు అసిస్టెంట్ మేనేజర్ ఎం. శివశంకర్ లిఖిత పూర్వక హామీ పత్రం ఇరిగేషన్ ఏఈ పరమేశ్‌తో పాటు హైడ్రా అధికారులకు అందజేశారు. దసరా పండుగ ఉన్నందున ఐదు రోజుల సమయం తమకు కావాలని, నాలా ఉన్న కట్టడాలను తొలగిస్తామని వ్రాసిన లేఖలో కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు వెనక్కి తగ్గి తాము కోరిన గడువు చూస్తామని ఆలస్యమైతే తామే రంగంలోని దిగి అక్రమ కట్టడాలను తొలగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కొండల్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై మొత్తం గుంతలే...

### -ఇబ్బంది పడుతున్న వాహనదారులు

### -పట్టించుకోని అధికారులు

**ధారూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** ప్రధాన రహదారులు గుంతలు పడి అధ్వానంగా మారడం, ప్రజలకు నరకయాతన కలిగిస్తున్నాయి. తాండూర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై మొత్తం రోడ్డు గుంతల మయంగా మారింది. కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయ ని చెప్తున్నారే తప్ప ఎవరు కూడా రోడ్ల ు బాగు చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతలేని రోడ్ల నిర్మాణం, రద్దీగా ఉండే రోడ్ల మధ్య భారీ గుంతల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇటీవలి వర్షాల వల్ల రోడ్లు మరింత దెబ్బతినడంతో ఈ సమస్య తీవ్రమైంది. గుంతలతో నిండిన రహదారుల వల్ల వాహనదారులు నిత్యం ప్రమాదాల ు ఎదుర్కొంటున్నారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం, నాసిరకం మరమ్మతులు చేయడమే ప్రధాన కారణమని



గుంతలమయంగా మారిన హైద్రాబాద్-తాండూరు ప్రధాన రహదారి

స్థానికులు వాపోతున్నారు. పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణం చేయడం లేదని, దీంతో ప్రమాదాల సంఖ్య రోజురోజుకుపెరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు పై ఇబ్బందికరంగా మారిన గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# బతుకమ్మ చీరలు ఏవీ ?

-మాజీ మంత్రి,మహేశ్వర్ ఏమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి పిలుపు

**చేవెళ్ల, అకోబర్ 1, ప్రభాతవార్త :** బతుకమ్మ పండుగ పోతున్న బతుకమ్మ చీరలు ఎక్కడ అని మాజీ మంత్రి, మహేశ్వర్ ఏమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. సిఎం రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగకు రెండు చీరలు అందజేస్తామంటే అడపడుచులు ఎంతో గానో ఎదుచు చూసిన బతుకమ్మ చీరలు మాత్రం అందలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వర్ ఏమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ శివారులో కరుణాకర్‌రెడ్డి ఫాంహౌజ్‌లో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి, మహేశ్వర్ ఏమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎంపిటిసి, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని తమ అభ్యర్దుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాజకీయాల్లో పదువుల కోసం ఓపిగా ఉండాలని పార్టీ కోసం నిబద్దతగా పనిచేసే నాయకులకు అవకాశాలు పుష్కలంగా లబిస్తాయన్నారు. చేవెళ్ళ మండలంలోని సర్పంచ్‌లను, ఎంపిటిసిలను, జడ్పిటిసి అభ్యర్దులను గెలిపించి తమ సత్తాచాటాలన్నారు. చేవెళ్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాభి జెండా ఎగురడం ఖాయమన్నారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి కుటుంటంకు రాజకీయంగా ఎదుగెందుకు తమకు చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు నిరంతరం అండగా ఉన్నారని, రాజకీయంగా పదవులను అనుబవిస్తున్నామంటే చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు తమపై చూపిన ప్రేమాబిమానాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిక తాము అండగా ఉంటామని, చేవెళ్ల ప్రాంత ప్రజలను ఊపిరిఉన్నంత వరకు మర్చిపోమని, చేవెళ్ల ప్రజలతోనే తమకు ముడి పడిఉందన్నారు. గెలిచే అభ్యర్దులను మాత్రమే ఎంపికి చేసి తమ అభ్యర్దుల గెలుపుకు నిరంతరం పాటుపడాలన్నారు. పోటీ చేయాలనుకున్న అభ్యర్దులు పోటి పడకుండా మాట్లాడుకుని ముందుకు వెళ్లాలన్నారు. స్దానిక సంస్దల ఎన్నికల్లో యువత కష్టపడి పనిచేస్తేనే భవిష్యత్తుంటుందన్నారు. కాంగ్రేస్ ఇచ్చిన హమిలను వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డు ఎక్కుతున్న ప్రభుత్వం మాత్రం స్పందించడంలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కోటి మహిళలకు కోటీశ్వరులను చేస్తామని మాయ మాటలు చేప్పి మహిళలను మోసం చేశారన్నారు. పండుగకు బతుకమ్మ చీరలను పంపిణి చేస్తామని చేప్పి పండుగ వచ్చిన చిరలను పంపిణి చేయడంలో కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఇచ్చిన ఎ ఒక్క హమిని కూడ నెరవెర్చలేదన్నారు. కాంగ్రేస్ పార్టీ భాకీ కార్డుతో ప్రతి ఒక్కరు తమ ఊర్లో ప్రచారం చేస్తే చాలు తమ అభ్యర్దులు గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి, నియోజకవర్గ మాజీ ఇంచార్జి దేశమోళ్ల అంజనేయులు, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపిపి శివప్రసాద్, మండల మాజీ సర్పంచులు శేరి శివారెడ్డి, పట్లోళ్ల హన్మంత్‌రెడ్డి, వనం మహేందర్‌రెడ్డి, నరహరిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సరేందర్, నియోకవర్గ యూత్ అద్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, మండల యూత్ అద్యక్షుడు తోట చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ కసిరె వెంకటేష్, మాజీ డైరెక్టర్‌లు కరుణాకర్‌రెడ్డి, అబ్దుల్ ఘని, వెంకటేష్, మహేష్, నాయకుల మాదవ్‌గౌడ్, ఎల్లయ్య, శేరిరాజు, పాల్గోన్నారు.



ముడిమ్యాలలో మాజీ మంత్రి,మహేశ్వర్ ఏమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి



మున్సిపాలిటీ సిబ్బందికి లైట్లను అందజేస్తున్న నాగిల్ల వెంకటేష్

## తల్లి జ్ఞాపకార్థం వీధిలైట్ల ప్రదానం

**ఆమనగల్లు, అక్టోబరు 01, ప్రభాత వార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 9వ శ్రీకాంత్ కాలనీలో వీధిలైట్ల సమస్య పరిష్కారానికి దాత నాగిళ్ల రఘునందన్ కుమారుడు నాగిల్ల వెంకటేష్ ఔదార్యం చూపారు. తల్లి పుష్పలత జ్ఞాపకార్థం శ్రీకాంత్ కాలనీ కి 11 వీధిలైట్ల ఎల్ఈడి డే లైట్ దీపాలను అందజేశారు. గత కొంతకాలంగా కాలనీలో అవసరమైన లైట్లు లేకపోవడంతో ప్రజలు కొంత ఇబ్బందులకు లోనయ్యారు. ఈ మేరకు నాగిళ్ల వెంకటేష్ కాలనీవాసులతో కలిసి బుధవారం మున్సిపాలిటీ విద్యుత్ సిబ్బందికి అందజేశారు వెంటనే కాలనీలో అవసరమైనచోట సిబ్బంది బిగించి వెలుగులు నింపారు. కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్, మైబెల్లి , శేఖర్ గుప్తా, రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

## భూమి పట్టా మార్పిడి నిలుపదల చేయాలి

...తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన గున్నమ్మ

**పెద్దేముల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** భూమి పట్టా మార్పిడి నిలుపదల చేయాలని



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గున్నమ్మ

పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెం దిన మాదారం గున్నమ్మ బుధవా రం స్థానిక తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదారం గున్న మ్మ మాట్లాడుతూ తన భర్త మాదారంబలవంతురెడ్డి గత నెల సెప్టెంబర్ 14 నాడు మరణించాడు. బలవంతురెడ్డికి ఇద్దరు భార్యలు ఉన్నారు. అందులో మొదటి భార్యగా నేను అనగా గున్నమ్మ, రెండవ భార్య సులోచన ఉన్నాము. నా భర్త బలవంతురెడ్డి పేరిట సర్వేనెంబర్లు 50, 67,91లలో 11,13 ఎకరాల భూమి ఉంది. అట్టి భూమిని మాదారం సులోచన తన పేరిట విరాసత్ చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. తనకు తెలియకుండా సులోచన పేరిట భూమి పట్టా మార్పిడి చేయరాదని, అంతేగాకుంగా ఫ్యామిలి మెంబర్స్ సర్టిపికేట్ ఇవ్వరాదని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపింది.

## మెడిసిటి ఆస్పత్రిలో లేబర్ అనల్జీషియా సదుపాయం

**మేడ్చల్, అక్టోబర్ 1. ప్రభాతవార్త :** ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొనే తీవ్రమైన నొప్పిని తగ్గించి, తల్లిగా మారే ఆనంద క్షణాలను మరింత సులభతరం చేసేందుకు గాను ఆధునిక సాంకేతికతతో కూడిని లేబర్ అనల్జీషియా సదుపాయాన్ని మెడిసిటీ ఆస్పత్రిలో అందు బాటులోకి తెచ్చారు. మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో గల మెడి సిటి ఆస్పత్రిలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లేబర్ రూమ్‌ను బుధవారం మెడ సిటి వైద్యకళాశాల ప్రసిడెంట్, ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు సుఖవంతమైన ప్రసవ అనుభవం అందించేందుకు మెడిసిటీ హాస్పిటల్‌లో ఈ సదుపాయం ప్రారంభించడం ఆనంద దాయకమని, మహిళలకు మరింత మెరుగైన చికిత్సను అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తామని చెప్పారు. లేబర్ అనల్జీషియా ద్వారా ప్రసవ సమయంలో నొప్పి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజీ విభాగాధిపతి డా. కల్పన, ప్రిన్సిపల్ మహేంద్ర సింగ్ నేగి, డైరెక్టర్ గీత, గైనకాలజీ విభాగ వైద్యులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



మెడిసిటి వైద్యకళాశాల ప్రసిడెంట్, ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ...



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**షాబాద్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** మండలంలోని మన్మర్రి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటల మధ్య ఆడి పాడారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ నిలుస్తోందనీ, బతుకమ్మ పండుగ వెనుక చాలా కథలు ఉన్నాయనీ, బతుకమ్మ పండుగ వెయ్యేళ్ల నాటిదని గ్రామంలోని అమ్మవ్వలు చెబుతున్నారు. బతుకమ్మ పండుగను తెలంగాణ ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తారనీ, బతుకమ్మ పండుగను గ్రామంలో తొమ్మిది రోజులు ఆడపడుచులు అందంగా ముస్తాబై, ప్రకృతిలో లభించే తంగేడు, గుమ్మాడి, బంతి, చామంతి, గునుగు, తదితర రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి పిల్లలు, పెద్దలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆట పాటలతో బతుకమ్మ నవరాత్రుల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగలో ఆడపడుచులు ప్రత్యేకమైన పాత్ర పోషిస్తారనీ, ఈ పండుగ ఆడవారికి ఎంతో సంతోషాన్నిస్తుందని, వారి మధ్య అనుబంధాన్ని, ఆప్యాయతను పెంచుతుందనీ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పెద్దవారు తెలపడం జరిగింది. ఈ వేడుకలలో అర్క సుమతమ్మ, సరిత, రజిత, శారదమ్మ, అనిత, దీక్షి త, గ్రామంలోని అక్క చెల్లెలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

### అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు



ఆమనగల్లులో బతుకమ్మలతో మహిళల బృందం

**ఆమనగల్లు,అక్టోబరు01 , ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రజలు సద్దుల బతుకమ్మ పండగను ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటుతూ తీరొక్క పూలతో అలంకరించి తయారు చేసిన బతుకమ్మలను మహిళలు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎప్పటిలాగా మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో దేవాలయం పరిసరాలు జనంతో క్రిక్కరిసిపోయింది. ముందస్తు అంచనాలతో ఉత్సవ కమిటి ఘనంగా ఏర్పాట్లు చేశారు. దీంతో ఒక్కసారిగా పండుగ వాతావరణం సంతరించుకుంది. సాయంత్రం నుండి రాత్రి వరకు బతుకమ్మ గీతాలపై ఆడిపాడి మురిపించారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులతోపాటు పురుషులు, వృద్దులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బతుకమ్మ ఆటలు చూపరులను కట్టిపడేశాయి. మొదటిసారి ఏర్పడిన దసర ఉత్సవ కమిటి సద్దుల బతుకమ్మ, దసర వేడుకలకు భారీ ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగానే హనుమాన్‌దేవాలయం ఎదుట భారీ సెట్టింగ్‌తో లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. దీంతో వేడుకలకు మరింత వన్నె చేకూరింది. అన్నివర్గాల ప్రజలు ఉల్లాసంగా బతుకమ్మ ఆడి అలరించారు. హనుమాన్‌దేవాలయం నుండి పోలిస్‌స్టేషన్ వరకు మహిళలు బృందాలుగా ఏర్పడి బతుకమ్మ ఆట ఆడారు. అనంతరం బతుకమ్మలను ముకుమ్మడిగా ఊరేగింపు బయలుదేరారు. ి దారి పొడవున ఉత్సవ కమిటి కాల్చిన బాణాసంచాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక సురసముద్రం చెరువు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రాంతంలో మహిళలు బతుకమ్మలను సంప్రదాయబద్దంగా నిమ్మజ్జనం చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటి కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఉత్సవ కమిటి ప్రతినిధులు తల్లోజు ఆచారి, తల్లోజు వెంకటయ్య, గుర్రం కేశవులు, కండె హరిప్రసాద్, బీమనపల్లి దుర్గయ్య, అప్పం శ్రీను, కండె భాస్కర్, చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మా, నిరంజన్‌గౌడ్, కోట్ల వెంకటేశ్, ఎర్రవోలు మహేశ్, కాలె మల్లయ్య, శ్రీకాంత్‌సింగ్, నాయకులు మేడిశెట్టి శ్రీధర్, సుందూరి చంద్రశేఖర్, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మతో యువతి

### హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..

**కొడంగల్ రూరల్, అక్టోబరు 1 (ప్రభాతవార్త):** కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో గల హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు, మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలనే పేర్చి ఆటాపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ రోజు కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం వేళలో ఉచితంగా బ్రేక్ ఫాస్ట్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కృష్ణ చైతన్య, రవీంద్ర, తరున్, రాజేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లిలో ..

**మేడ్చల్, అక్టోబర్ 1. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లిలో సద్దుల బతుకమ్మ పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామ ప్రధాన కూడలి వద్దకు మహిళలు తీసుకెళ్లి బతుకమ్మ ఆడారు. అనంతరం గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు.



మేడ్చల్ మున్సిపాలిటీలోని అత్వెల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

### ఘట్‌కేసర్‌లో....

**ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగను ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తీరొక్క పూలను సేకరించి పసుపుతో గౌరమ్మను చేసి పూజ చేసిన అనంతరం బతుకమ్మలను తయారు చేశారు. నవరాత్రుల్లో భాగంగా సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామాల్లో సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ శివారెడ్డిగూడ, కొండాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, మాదారం, ఘణాపూర్, లింగాపూర్, అవుషాపూర్, అంకుశాపూర్ తదితర గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆడారు. పలు చోట్ల డీజే సౌండ్స్ ఏర్పాటు చేయగా మహిళలు బతుకమ్మ పాటలతో దాండియా, కోలాటం ఆడుతూ సందడి చేశారు. కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రజలు దుర్గామాతను దర్శించుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో బంతి, చామంతి, గునుగు, ముత్యాల పువ్వుల అమ్మకాలు జోరుగా జరిగాయి. గత 9 రోజులుగా జరుగుతున్న బతుకమ్మ వేడుకలు చివరి రోజు బతుకమ్మతో ముగిసాయి. మాజీ సర్పంచులు వేముల మమతగౌడ్, ఏనుగు కావేరి, చిలుగూరి మంగమ్మ, మాజీ ఎంపిటిసి సభ్యురాళ్లు కందుల సరళ, కొమ్మిడి శోభారాణి, మాజీ కౌన్సిలర్ చిల్కూరి హేమలత, మాజీ వార్డుసభ్యురాళ్లు వేముల శోభ, వేముల పద్మ, మండలి సువర్ణ, బర్ల అనిత, వేముల శ్వేత, మందుల మయూరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం చెరువులు, కుంటలు, వాగుల్లో బతుకమ్మలను సాముహికంగా నిమజ్జనం చేసి ప్రసాదాలను పంచుకున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బతుకమ్మ ఆడిన చోట్ల పారిశుద్య పనులు చేయించి లైటింగ్, సౌండ్‌బాక్స్‌లు ఏర్పాటు చేయించారు.





ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు